ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 125 | పేజీలు: 5 | వెల: రూ.3/- | శనివారం 16 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

**హైదరాబాద్ అభివృద్ధిలో ఎందరిదో పాత్ర**

**పెట్టుబడుల కోసం తిరుగుతూ..**

**సొంతవారిని వదులుకుంటామా**

**క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో సిఎం రేవంత్**



**హైదరాబాద్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు– ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు.. లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది అని సీఎం చెప్పుకొచ్చారు.

# సామాన్యులకు 'డబుల్' దీపావళి కానుక

**జీఎస్టీ విధానంలో సమూల మార్పులు**

**సామాన్యులు వాడే వస్తువులపై జీఎస్టీ భారీగా తగ్గింపు**

**ఎర్రకోట నుంచి ప్రధాని నరేంద్ర మోదీ కీలక హామీ**

**పన్నుల భారం తగ్గించడమే లక్ష్యమని స్పష్టం చేసిన ప్రధాని**

**జీఎస్టీ రేట్ల సమీక్ష తక్షణ అవసరమని వ్యాఖ్య**

**పంద్రాగస్టు వేడుకల్లో ప్రధాని**



**న్యూఢిల్లీ, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ ప్రజలకు ఒక తీపి కబురు అందించారు. ఈ ఏడాది ప్రజలకు "డబుల్ దీపావళి" కానుక ఇవ్వబోతున్నట్లు ప్రకటించి, సామాన్యులపై పన్ను భారాన్ని తగ్గించే దిశగా కీలక హామీ ఇచ్చారు. ముఖ్యంగా నిత్యం ఇంట్లో వాడే వస్తువులపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ని భారీగా తగ్గించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ, "ఈ దీపావళికి నేను మీకు డబుల్ దీపావళిని జరిపించబోతున్నాను. దేశ ప్రజలకు ఒక పెద్ద బహుమతి అందబోతోంది. సాధారణ గృహ వినియోగ వస్తువులపై జీఎస్టీలో భారీ కోత ఉంటుంది" అని అన్నారు. ప్రస్తుతం ఉన్న జీఎస్టీ రేట్లను సమీక్షించడం తక్షణ అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. సామాన్యులపై పన్ను భారం తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కొత్త తరం జీఎస్టీ సంస్కరణలను సిద్ధం చేస్తోందని మోదీ వెల్లడించారు. ఇదే సందర్భంగా పాలన, పన్నుల విధానం, ప్రభుత్వ సేవల వంటి కీలక రంగాల్లో నూతన తరం సంస్కరణలను వేగవంతం చేసేందుకు ఒక ఉన్నత స్థాయి టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ ప్రకటించారు. "మేము నెక్స్ట్–జనరేషన్ సంస్కరణల కోసం ఒక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. అన్ని రకాల సంస్కరణలను తీసుకురావడమే ఇప్పుడు మా లక్ష్యం" అని ఆయన తెలిపారు. భారతదేశంలో జీఎస్టీ విధానం అమలులోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ..మిగతా 2లో



# నీటి వాటాల విషయంలో రాజీ లేదు

**హైడ్రాతోనే హైదరాబాద్‌కు రక్షణ**

**కృష్ణ, గోదావరి జలాలను పూర్తిగా వినియోగిస్తాం**

**అప్పులకుప్ప చేసిన గత ప్రభుత్వం**

**గోల్కొండ కోట నుంచి సీఎం రేవంత్ ప్రసంగం**



**హైదరాబాద్ ఆగస్ట్ 15 (ప్రభాత ఉదయం)**

కృష్ణా గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. స్వాతంత్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ పతాకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ ..మిగతా 2లో



# శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

**ఉద్యమ నిర్మాణం ఆశామాషీ వ్యవహారం కాదు**

**ప్రజా యోధుడు పుస్తకావిష్కరణలో కేటీఆర్**

**హైదరాబాద్ ఆగస్ట్ 15(ప్రభాత ఉదయం)**

శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు. 'తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు. 2004లో భారతదేశానికి తిరిగి వచ్చి ఉద్యోగం చేస్తూనే 2006 వరకు జయశంకర్ సార్, విద్యాసాగర్ సార్, కేసీఆర్‌తో గడిపే అవకాశం ..మిగతా 2లో



2

# ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

**ప్రమాదంలో పది మంది దుర్మరణం**

# ట్రంప్-పుతిన్ కీలక భేటీకి వేదికగా అలస్కా



2

**ట్రంప్-పుతిన్ సమావేశం**

**కనీవినీ ఎరుగని భద్రత!**

**వారం రోజుల వ్యవధిలోనే హడావుడిగా ఏర్పాట్లు**

# రాజ్ భవన్‌లో ఎట్ హొం



స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్‌భవన్‌లో ఎట్‌హెూం కార్యక్రమం జరిగింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఇచ్చిన తేనీటి విందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన వారి వద్దకు గవర్నర్, సీఎం వెళ్లి పలకరించారు.


# పారదర్శకతతోనే అభివృద్ధి పరుగులు

హైదరాబాద్ ఆగస్ట్ 15(ప్రభాత ఉదయం)

ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. మూడు రోజుల పాటు- ఈ ప్రాపర్టీ షో కొనసాగనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ శతాబ్దాలుగా సాగిన హైదరాబాద్ అభివృద్ధిలో ఎంతో మంది పాత్ర ఉందన్నారు. పాలకులు మారినా పాలసీ పెరాలసిస్ లేకపోవడంతో అభివృద్ధి కొనసాగిందని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టే ఎలాంటి నిర్ణయాలను ఈ ప్రభుత్వం తీసుకోదు. పెట్టుబడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత నాది. దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తున్నాం. స్వదేశీ పెట్టుబడుల విషయంలో కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన మేము.. ఈ దేశ వాసులను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలని అన్నారు. నేను మధ్యతరగతి మనస్తత్వం ఉన్న వ్యక్తిగా ఆలోచిస్తాను. ప్రజల సంపద కొల్లగొట్టి విదేశాలకు తరలించి దాచుకునే ఆలోచన నాకు లేదు. గత ప్రభుత్వం అధిక వడ్డీ రేట్లకు భారీగా రుణాలు తెచ్చింది. మేం పాత రుణాలను తక్కువ వడ్డీ రేట్లకు రీషెడ్యూల్ చేయించాం. మెట్రో రైలు విస్తరణ కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం. మహారాష్ట్రలో 40




విమానాశ్రయాలుంటే.. మనకు ఒక్కటే ఉంది. గత ప్రభుత్వం కొత్త విమానాశ్రయాల గురించి పట్టించుకోలేదు. మేం కేంద్రాన్ని ఎన్నోసార్లు సంప్రదించి రెండు విమానాశ్రయాలు సాధించాం. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు విమానాశ్రయాలు సాధిస్తాం. రీజినల్ రింగ్‌రోడ్డు, రీజినల్ రింగ్‌రోడ్డు రైలు రింగ్ కోసం కృషి చేస్తున్నామని రేవంత్ తెలిపారు. విదేశీ సంస్థలను ప్రోత్సహించిన తాము, ఈ దేశ, రాష్ట్ర సంస్థలను ఎందుకు ప్రోత్సహించమో ఆలోచించాలన్నారు. మిమ్మల్ని ఎందుకు వదులుకుంటాం అని, అపోహలు సృష్టించే వాళ్లతో ప్రయాణిస్తే ఇలాగే ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలని, అప్పుడే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పెట్టు బడులకు రక్షణ కల్పించడమే కాదు, లాభాలు వచ్చేలా ప్రోత్సహించే బాధ్యత తనది అని సీఎం హామీ ఇచ్చారు. ప్రతీ వ్యక్తిని సంతోష పెట్టకపోవచ్చు. నేను మధ్యతరగతి ఆలోచన ఉన్న వాణ్ణి, ఉన్నంతలో సర్దుకుపోయే తత్వం నాది. నేను ఓపెన్ మైండ్‌తో ఉన్నా. నాకు 10 ఆప్షన్స్, మీకు ఒకటే ఆప్షన్. వైఎస్ ఔటర్ వేసినప్పుడు కూడా ఆరోపణలు చేశారు, అపోహలు సృష్టించారు. ఎవరు ఏం ఆలోచన చేసినా దాని వెనక ఎవరో ఒకరు బెనిఫిట్ అవుతారు. ఫోర్త్ సిటీ అంటే, కొందరు ఫోర్ బ్రదర్స్ అంటున్నారు. మీరే కదా నా ఫోర్ బ్రదర్స్. మెట్రో విస్తరణ చేయకపోవడం వల్ల పదేళ్లు వెనక పడ్డం. డిల్లీ పోతున్నారు అని లెక్కలు వేస్తున్నారు. అనుమతులు ఇచ్చే వారు డిల్లీలోనే కదా ఉన్నది. సీఎంకి డిల్లీలో బంగ్లా ఎందుకు ఇచ్చారు. ఫార్మ్ హౌస్ లాగ వాడటానికి ఇవ్వలేదని అన్నారు. కాళేశ్వరం కోసం 11.50కి వడ్డీకి అప్పులు తెచ్చారు. మనం తెస్తమా..?. కాళేశ్వరంపై తెచ్చిన అప్పులో 29 వేల కోట్ల అప్పు కట్టిన ఇప్పటి వరకు. డెట్ రిస్ట్రాక్షన్ ఇవ్వండి అని అడిగా. ప్రధాని మోదీతో మాట్లాడి 7.5 ఇంట్రెస్ట్ కి తగ్గించా. అది నా కమిట్‌మెంట్ జపాన్లో ఏ కంపెనీతో మాట్లాడినా పోర్ట్ కనెక్టివిటీ అడుగుతున్నారు. 45 కిమీ మేర రింగ్ రోడ్డు ఉంది, 11 రేడియల్ రోడ్డులు ప్లాన్ చేస్తున్నాం. హైడ్రా ఎందుకు తెచ్చాం. చెరువులు మనమే మూసేస్తిమి. నీళ్ళు ఇంట్లకు రాకుంటే ఎటు పోతాయి. యుద్ధం వచ్చినప్పుడు సైనికులే కాదు. అక్కడక్కడ సామాన్యులు కూడా చనిపోతారు' అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.



ఎస్ శ్రీనివాస్ గుప్తా కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎస్ శ్రీనివాస్ గుప్తా, అతని అనుచరులు

బుద్వేల్ ఆగస్టు 15(ప్రభాత ఉదయం): బాబుల్ రెడ్డి నగర్ జీహెచ్ఎంసీ మాజీ వార్డు కమిటి మాజీ సభ్యులు ఎస్ శ్రీనివాస్ గుప్తా తన అనుచరులతో కలసి బీఆర్ఎస్ ను వీడి శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ శ్రీనివాస్ గుప్తా కు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. శ్రీనివాస్ గుప్తా పార్టీలో చేరడంతో బాబుల్ రెడ్డినగర్ లో కాం గ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. కాంగ్రెస్ లో చేరిన వారిలో సందీప్ గుప్తా, కాళీదాస్, హనుమంతు సాగర్. కిషోర్. రవి, ఎటీ నాగరాజ్ ముదిరాజ్, పల్లపు జగన్, దుర్గాప్రసాద్. మల్లేశ్ గుప్తా, ప్రకాశ్, నర్సింహ్మా తో పాటు మరో పది మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్. దనుంజయ, టి.రాము గౌడ్, టి.ప్రేంగౌడ్, సంకూరి జయప్రకాశ్, సరికొండ వెంకటేశ్, ఓంప్రకాశ్, అర్థం లక్ష్మయ్య గుప్తా, వూరె శ్రీనివాస్ గు ప్తా. రంగ ప్రభాకర్ గుప్తా, శేకర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

**కనీస సమాచారం ఇవ్వక పోవడం బాధాకరం : పీసీసీ ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్**

శ్రీనివాస్ గుప్తా కాంగ్రెస్ లో చేరే విషయంలో తనకు కనీస సమాచారం ఇవ్వక పోవడం బాధాకరం అని పీసీసీ ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శ్రీనివాస్ కాంగ్రెస్ లో చేరడం పార్టీ పై ఉన్న ప్రేమతో కాదని, ప్లాట్ల బిజినెస్ కోసం కాంగ్రెస్ లో చేరుతున్నట్లు ఉందని అన్నారు.

## సామాన్యులకు 'డబుల్' దీపావళి కానుక

మొదటి పేజీ తరువాయి...

ప్రధాని నుంచి ఈ ప్రకటన రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. 2017లో ప్రారంభమైన జీఎస్టీ, దేశ పరోక్ష పన్నుల వ్యవస్థను ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ప్రతిపాదిత సంస్కరణలు పన్నుల విధానాన్ని మరింత సరళతరం చేసి, పారదర్శకతను పెంచుతాయని భావిస్తున్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన ఈ 'డబుల్' హామీతో, రాబోయే దీపావళి పండుగ నాటికి పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు వస్తాయోనని పౌరులు, వ్యాపార వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

## ట్రంప్-పుతిన్ కీలక భేటీకి వేదికగా అలస్కా

మొదటి పేజీ తరువాయి...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య శుక్రవారం జరగనున్న అత్యంత కీలక సమావేశానికి అలస్కాలోని యాంకరేజ్ నగరం వేదికైంది. కేవలం వారం రోజుల వ్యవధిలోనే ఈ భేటీని ప్రకటించడంతో ఏర్పాట్ల కోసం అమెరికా అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారు. వందలాది మంది సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు, భద్రతా సిబ్బందితో యాంకరేజ్ నగరం ఒక శత్రు దుర్భేద్యమైన కోటలా మారిపోయింది. ప్రస్తుతం అలస్కాలో పర్యాటక సీజన్ కావడంతో ఈ ఏర్పాట్లు అధికారులకు పెను సవాలుగా మారాయి. నగరంలోని హెూటళ్లన్నీ నిండిపోవడం, అద్దెకు కార్లు దొరక్కపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కార్గో విమానాల్లో ప్రత్యేక వాహనాలను, కమ్యూనికేషన్ పరికరాలను, వైద్య సామాగ్రిని యాంకరేజ్‌కు తరలిస్తున్నారు. వందలాది మంది ఏజెంట్లు, సిబ్బంది నగరంలో మోహరించారు. ఈ శిఖరాగ్ర సమావేశం యాంకరేజ్‌లోని అతిపెద్ద సైనిక స్థావరమైన "జాయింట్ బేస్ ఎల్మెన్‌డార్ఫ్-రిచర్డ్‌సన్"లో జరగనుంది. ఈ సైనిక స్థావరానికి పటిష్టమైన భద్రత, నియంత్రిత గగనతలం ఉండటంతో పాటు, ప్రజలకు ప్రవేశం లేకపోవడం భద్రతాపరంగా కలిసివచ్చే అంశమని అధికారులు భావిస్తున్నారు. "ఇది పర్యాటక సీజన్ కావడంతో హెూటళ్లు, కార్లకు కొరత ఉంది. సమావేశాన్ని సైనిక స్థావరంలో నిర్వహించడం వల్ల చాలా సమస్యలు తీరాయి" అని అలస్కా గవర్నర్ మైక్ డన్లీవీ తెలిపారు. ఈ సమావేశంలో భద్రతా ఏర్పాట్లు అత్యంత క్లిష్టంగా మారాయి. ఇద్దరు అగ్రనేతలకు వారి వారి దేశాల భద్రతా సిబ్బంది రక్షణగా ఉంటారు. అమెరికా గడ్డపై సమావేశం జరుగుతున్నందున, రష్యా భద్రతా సిబ్బందికి సమానంగా అమెరికా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు ఉంటారు. "ఒకరి తలుపు మరొకరు తెరవరు, ఒకరి వాహనంలో మరొకరు ప్రయాణించరు. సమావేశ గది బయట 10 మంది అమెరికన్ ఏజెంట్లు ఉంటే, మరోవైపు 10 మంది రష్యా ఏజెంట్లు ఉంటారు. ప్రతీ విషయంలోనూ గన్‌కు గన్, ఏజెంట్‌కు ఏజెంట్ అన్నట్లుగా సమానత్వం పాటిస్తారు" అని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఒక అధికారి వివరించారు. ఈ సమావేశం ఎంత హడావుడిగా ఖరారైందంటే, యాంకరేజ్‌కు చెందిన బ్యూ డిస్రో అనే ఒక రియల్టర్‌కు మొదట యూఎస్ సీక్రెట్ సర్వీస్ నుంచి, ఆ తర్వాత న్యూయార్క్‌లోని రష్యా కాన్సులేట్ నుంచి ఇళ్ల కోసం ఫోన్లు రావడం గమనార్హం. ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా ఈ సమావేశం జరుగుతోందని, భూభాగాల మార్పిడి వంటి అంశాలు చర్చకు రావచ్చని ట్రంప్ పేర్కొన్నారు. మరోవైపు, ట్రంప్‌తో సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి పుతిన్ ఈ భేటీని ఉపయోగించుకోవాలని చూస్తున్నారు.

## ఆగివున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న బస్సు

కోల్‌కతా ఆగస్ట్ 15 (ప్రభాత ఉదయం)

స్వాతంత్ర్య దినోత్సవం రోజున విషాద ఘటన చోటు చేసుకుంది. పశ్చిమ బెంగాల్‌లోని పుర్బా బర్ధమాన్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక జాతీయ రహదారి 19 లోని నాలా ఫెర్రీ ఘాట్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. శుక్రవారం వేకువజాము బర్ధమాన్ నుంచి దుర్గాపూర్ వెళ్తున్న ప్రైవేట్ ప్యాసింజర్ బస్సు ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక వైపు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు మృతి చెందగా 35 మందికి గాయాలయ్యాయి. ప్రయాణికులంతా బిహార్ వాసులని తెలిసింది. వీరంతా గంగా నదిలో పవిత్ర స్నానాలు ఆచరించి తిరిగి వెళ్తున్నారు. ఈ ప్రమాద సమయంలో మొత్తం 45 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. చనిపోయిన వారిలో ఎనిమిది మంది పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. అలాగే గాయపడ్డ వారిలో ఆరుగురు పిల్లలు ఉన్నారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్ జిల్లాలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ట్రక్కును కారు ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బాగ్నాడి పోలీస్ స్టేషన్ పరిధి చిర్చారి గ్రామం సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు 25 నుంచి 34 ఏళ్ల మధ్య వయస్సు గల ఏడుగురు స్నేహితులు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి అంతర్రాష్ట్ర పర్యటనకు బయలుదేరారు. ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తర్వాత, ఛత్తీస్‌గఢ్ మీదుగా ఒడిశాలోని పూరికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. కారు డ్రైవర్ నిద్రమత్తులో ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసుల దర్యాప్తులో తేలింది. డ్రైవర్ నిద్రలోకి జారుకోగానే వాహనం డివైడర్‌ను దూకి ఎదురుగా ఉన్న లేన్‌లోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. దీంతో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌కు చికిత్స అందిస్తున్నారు.

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

దక్కింది. ఈ రెండు సంవత్సరాల కాలంలో చాలా అనుమానాలు, సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కలిగింది. పార్టీ ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చరిత్రలో జరిగిన అంశాలపై అవగాహన పెంచుకున్నాను. రాష్ట్రం సాధించిన తర్వాత ఎవరైనా ఏద్కెనా మాట్లాడవచ్చు, కేసీఆర్ ఏం చేశాడని కొట్టిపారేయవచ్చు. కానీ 25 ఏళ్ల కిందటి పరిస్థితి మాత్రం ఇలా లేదు. ఆ రోజు కేంద్రంలో వాజపేయి నేతృత్వంలో ఎన్డీఏ అధికారంలో ఉంది. ఎన్డీఏ కన్వీనర్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తెలంగాణ బద్ధ వ్యతిరేకి చంద్రబాబు నాయుడు ఉన్నారు. మరోవైపు తెలంగాణ దుర్భర పరిస్థితికి కారణమైన వందేళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఉంది. ఆ రోజుల్లో కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ చాలా బలంగా ఉండేవి. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం ఒక పార్టీ పెట్టి, రాజకీయ శక్తిగా ప్రజల ఓట్లను ఆయుధంగా చేసుకొని పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును పాస్ చేయించుకొని రాష్ట్రాన్ని సాధించుకుంటామని చెప్పడం దుస్సాహసం అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు, బీజేపీ వంటి జాతీయ పార్టీలు, తెలుగుదేశం, డీఎంకే వంటి ప్రాంతీయ పార్టీలు మాత్రమే ఇవాళ నిలదొక్కుకున్నాయి. కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు, ప్రపంచమంతా కుగ్రామంగా మారుతుంటే, సరిహద్దులు చెరిగిపోతుంటే ఇంకా ప్రాంతీయ తత్వాలు ఏమిటని విమర్శించారు. పదవి రాకపోతే తెలంగాణ నినాదాన్ని ఎత్తుకుంటారు. పదవి రాగానే ఆ జెండాను పక్కన పెడతారన్న అపనమ్మకం తెలంగాణ సమాజంలో బలంగా ఉండేది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్, టీడీపీ, బీజేపీలను తట్టుకొని పార్టీ పెట్టి, రాజకీయ లక్ష్యాలను సాధించాలంటే ఎంత కష్టమో, గమ్యం తెలియని ప్రయాణం ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోండి. 2001 నుంచి 2014 వరకు ఆయన పడ్డ కష్టం ముందు ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న కష్టం ఏమాత్రం కాదు. ఎన్నో ప్రతికూల శక్తులు అడ్డంగా ఉన్నప్పుడు, దుర్మార్గమైన రాజకీయ వ్యవస్థ పార్టీని చిదిమివేయాలని చూస్తున్నప్పుడు, తెలంగాణను నడిపే సమర్థత ఉందా అని మనల్ని అవహేళన చేస్తున్నప్పుడు కేసీఆర్ ఒక్కరే తెలంగాణ కోసం నిలబడ్డారు. మన భాష, మన యాసను సినిమాల్లో జోకర్లకు, విలన్లకు మాత్రమే ఉపయోగించారు. అలాంటి పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడాలంటే తెగింపు కావాలి. కలిసి వచ్చే కాలానికి నడిచొచ్చిన కొడుకులా కేసీఆర్ తెలంగాణ కోసం ఉద్యమించారు. ఎన్నో ఎదురుదెబ్బలు తగిలినా ఏ రోజు నమ్మకాన్ని కోల్పోకుండా, ప్రజల మీదనే భారాన్ని ఉంచి, దేవుడి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమాన్ని కేసీఆర్ కొనసాగించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్తున్న తాను తిరిగి తెలంగాణ గడ్డ మీదనే కాలు పెడతానని చెప్పాలంటే దానికి ఎంతో గుండె ధైర్యం కావాలి. నేను ఎత్తిన జెండా దించితే రాళ్లతో కొట్టి చంపండని 2001లో జరిగిన సింహగర్జనలో కేసీఆర్ ప్రజలకు చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. ఆరు గ్యారెంటీలతో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ అమలు చేయని నేటి రాజకీయ నాయకుల మధ్య అలాంటి మాటను ఊహించలేం. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అని చెప్పే గుండె ధైర్యం కేసీఆర్‌కు మాత్రమే ఉంది. తెలంగాణ వచ్చాక ఒక అకుంఠిత దీక్షతో రాష్ట్రాన్ని పునర్నిర్మించారు. పల్లెల్లో ఏమేమి ఉండాలో ఆలోచించిన ఒకే ఒక్క నాయకుడు భారతదేశంలో కేసీఆర్ అని గుర్తు చేశారు.

## నీటి వాటాల విషయంలో రాజీ లేదు

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా మాట్లాడుతూ కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటా విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నీటి కోసమే ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని కృష్ణా, గోదావరి నదుల్లో తెలంగాణ వాటాలోని ప్రతి చుక్కా నీటిని తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరి ఒత్తిడికి లొంగేది లేదు. బెదిరేది లేదని కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను తీసుకుని తీరుతామని తేల్చి చెప్పారు. 4 కోట్ల ప్రజల పక్షాన తెలంగాణ హక్కులను సాధించుకుంటామన్నారు. తెలంగాణకు నీరు ఇచ్చాకే మిగితా ఎవరికైనా ఇచ్చేదన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన తిప్పికొట్టే బాధ్యత మాదని అన్నారు. హైదరాబాద్ తెలంగాణకు బలమని, రాష్ట్ర రాజధానిలో సగర్వంగా మిస్ వరల్డ్ కాంపిటిషన్ నిర్వహించుకున్నామని గుర్తు చేశారు. ప్రపంచ నగరాలతో పోటీ పడేలా హైదరాబాద్‌ను మరింత తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేయాలని ఇందు కోసం తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని రూపొందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంటరీని ఈ ఏడాది డిసెంబర్ కల్లా రిలీజ్ చేసి జాతికి అంకితమిస్తామని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం గోదావరిలో కలిసి పోయిందని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు హైడ్రాను అస్త్రంగా వాడుకుంటున్నాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు కురుసినప్పుడు గతంలో పరిస్థితికి, ఇప్పటి పరిస్థితికి భేరీజు వేడుకోండన్నారు. ఎంత భారీ వర్షం పడినా గంటా, రెండు గంటల వ్యవధిలోనే ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి,వరద నీటిని మళ్లించడంలో హైడ్రా బాగా పని చేస్తోందని ప్రశంసించారు.

అక్రమ నిర్మాణాల విషయంలో చర్యలు తీసుకోవడం, చెరువుల పునరుద్ధరణలో హైడ్రా సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. హైడ్రా అవసరాన్ని హైదరాబాద్ గుర్తిస్తోందని, హైడ్రాను బూచిగా చూపి రాజకీయ లబ్ధి పొందాలను కోవడం దుర్మార్గం అని విమర్శించారు. పేదలు మురికి కూపంలో జీవితాలు వెల్లదీయాలని సంకుచితంగా ఆలోచించే వాళ్లే హైడ్రాను వ్యతిరేకిస్తూ దానిని ఒక బూచిగా చూపిస్తూ పేదల్లో అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. ఇప్పటి వరకు హైడ్రా 13 పార్కులు, 20 సరస్సులను ఆక్రమణల నుంచి రక్షించింది. అంబర్ పేట బతుకమ్మ కుంటను పునరుద్ధరించింది. 30 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడిరది. ఈరోజు సామాన్య ప్రజలు హైడ్రాకు పాలాభిషేకం చేస్తున్నారు. మేం అధికారం చేపట్టే నాటికి వారసత్వంగా 8 లక్షల 21 వేల 651 కోట్ల అప్పులు, బకాయిలుగా మిగిల్చి వెళ్లారు. దీనిలో 6 లక్షల 71 వేల 757 కోట్ల అప్పులు ఉద్యోగుల, ఇతర పథకాలకు సంబంధించిన బకాయిలు 40 వేల 154 కోట్లు-. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ , సింగరేణి, విద్యుత్ ఇతర విభాగాలకు చెల్లించాల్సిన బకాయిలు లక్షా 9 వేల 740 కోట్లు గత పాలకులు చేసిన అప్పును సర్వీస్ చేయడానికి ఇప్పటి దాకా అసలు రూపేణా లక్షా 32 వేల 498 కోట్లు-, వడ్డీలకు 88 వేల 178 కోట్లు కలిసి మొత్తం 2 లక్షల 20 వేల 676 కోట్ల డేట్ సర్వీసింగ్ చేశాం' అని సీఎం చెప్పారు.



సత్యనారాయణ గౌడ్‌ను సన్మానిస్తున్న అత్తాపూర్ లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్మెంట్ వాసులు

## అసిస్టెంట్ ఇంజనీర్ సత్యనారాయణగౌడ్‌ను సన్మానించిన లక్ష్మీరామ్ హరన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు

బుద్వేల్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం) : భారీ వర్షాలు, ప్రకృతి విపత్తుల సందర్భంలో అత్తాపూర్ పరిసర ప్రాంతాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కోసం ఆ శాఖ అందించిన సేవలకు గాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లక్ష్మీ రామ్ హరన్ అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అసిస్టెంట్ ఇంజనీర్ సత్యనారాయణ గౌడ్ కు ఘనంగా సన్మానించారు.



బుద్వేల్ లో ఈదమ్మ, పోచమ్మ దేవాలయాల జీర్ణోద్ధరణ పూజలలో పాల్గొన్న భక్తులు

## ఘనంగా ఈదమ్మ, పోచమ్మ దేవాలయాల పునర్నిర్మాణం పూజలు

బుద్వేల్, ఆగస్టు 15(ప్రభాత ఉదయం): బుద్వేల్ బస్తీలోని పురాతన ఈదమ్మ, పోచమ్మ దేవాలయాల పునర్నిర్మాణంలో బాగంగా శుక్రవారం రాజు పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, జీర్ణోద్ధరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు కోరని సదానంద్, కోరని బాల్రాజ్, కోరని దయానంద్, కోరని దేవదానం, కోరని అర్జున్, కోరని శ్యామ్, కోరని బాబురావు, కోరని నరేందర్, కోరని యాదయ్య, గుంటి సత్యం, వెంకటేశ్, మిలట్రీ బాబు, రత్నం, దేవదాస్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సి. చంద్రమౌళి, రజనీకాంత్ గౌడ్ ఎం. నరేశ్ యాదవ్, సత్యనారాయణ గౌడ్, దేవేందర్ గౌడ్, హరికిరణ్ గౌడ్లు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఘనంగా

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కాటేదాన్ బీజేపీ కార్యాలయం ముందు మువ్వన్నెల జెండాను ఎగురవేస్తున్న చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి లు



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పథకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



హైదర్ గూడ మహాత్మ గాంధీ విగ్రహం ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఎం సంగీత గౌరీశంకర్




బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ కాలనీ లో జెండా ఎగురవేసిన కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్



వ్యవసాయ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జెండాకు వందనం చేస్తున్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య



జాతీయ వరి పరిశోధనా సంస్థలో జెండా ఎగురవేసిన డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం



రాజేంద్రనగర్ విద్యుత్ డీ ఈ కార్యాలయంలో జెండా ఎగురవేసిన డీఈ పి రత్నాకర్ రావు

బుద్వేల్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, విద్యాలయాలు, బస్తీలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. కాటేదాన్ లోని బీజేపీ కార్యాలయం ఆవరణలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్థానిక బీజేపీ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి తో కలసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు బాబుల్ రెడ్డినగర్, మైలార్ దేవుపల్లి ప్రాంతాలలో ఎమ్మెల్యే టీ.ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి జాతీయ పతాకాలను ఎగురవేశారు. బుద్వేల్ న్యూ గ్రీన్ సిటీ కాలనీ, ఎర్రబోడ ప్రాంతాలలో రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.అర్చన జయప్రకాశ్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. హైదర్ గూడ పరిసర బస్తీలలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీత గౌరీ శంకర్ త్రివర్ణ పతకాలను ఎగురేశారు. రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సుసలో ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ లో ఆ సంస్థ యాక్టింగ్ డైరెక్టర్ డాకర్ గోపాల్ లాల్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థలో ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్రకుమార్, రాజేంద్రనగర్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో డీఈ పి.రత్నాకర్ రావు, రాజేంద్రనగర్ డీసీపీ కార్యాలయంలో డీసీపీ సీహెచ్ శ్రీనివాస్ , ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ తుల శ్రీనివాస్, రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి, అత్తాపూర్ పోలీస్ స్టేషన్లలో ఇన్స్పెక్టర్లు క్యాస్ట్రో, నరేందర్, నాగేశ్వర్ రావు, రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి జాతీయ పతాకాలను ఎగురవేశారు. శివరాంపల్లి శ్రీ సరస్వతీ శిశుమందిరంలో మేరు సంఘం రాష్ట్ర నాయకులు పెండ్యాల చంద్రమోహన్, రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్లో క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేశ్ లతో పాటు సర్కిల్ లోని వివిధ ప్రాంతాలలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో నాయకులు టి.ప్రేందాస్ గౌడ్, వై.శ్రీదర్, ఎం.రామేశ్వర్ రావు, కొలన్ సుభాష్ రెడ్డి, ఎం.కొమురయ్య, వేముల శ్రీనివాస్, కె.శ్రీనివాస్ గౌడ్, పి.దేవేందర్ గౌడ్, రావుల జంగయ్య , ఎన్.మల్లారెడ్డి, వనం శ్రీరాంరెడ్డి, ఎ.సదాలక్ష్మి, టి.రాము గౌడ్, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేశ్ లు జాతీయ పతాకాలను ఎగురవేశారు.



## స్వరాజ్యమే లక్ష్యంగా అహింస పద్ధతిలో నాడు అనుసరించిన విధానాలు, చేసిన పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం

### స్వాతంత్ర్య పోరాటంలో మహానుభావుల సేవలు చిరస్మణీయం

### ఎంతో మంది మహనీయుల త్యాగల ఫలితమే స్వాతంత్ర్య వేడుకలు

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని పలు డివిజన్ లలో డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ చైతన్య స్కూల్ కూకట్ పల్లి క్యాంపస్ లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ముఖ్య అతిధిగా హాజరైన స్వాతంత్ర సమర యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణపాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి సమకూర్చి పెట్టారని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని అన్నారు. బానిస సంకెళ్ళు తెంచుకొని సాధించుకున్నఈ స్వాతంత్ర్య భారతాన్ని, రాజ్యాంగాన్ని కొన్ని శక్తులు విచ్చిన్నం చేయడానికి ప్రయతిస్తున్నాయని, వారి నుంచి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్వాతంత్ర పోరాట వీరులను స్మరిస్తూ.. విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్తేజ పూర్వకమైన దేశ భక్తి గేయాలతో అందరిని అలరించాయి. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ శ్రీనివాస్ రెడ్డి, విజయ గణపతి ఆలయ చైర్మన్ రాకేష్, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హేమంత్, అశోక్, విఠల్ రెడ్డి, నరసింహ యాదవ్, జమీల్, సుంకన్న, మస్తాన్ రెడ్డి, శేఖర్ గజానంద్, శ్రీనివాస్ రెడ్డి, ఆదిరెడ్డి, కనకయ్య, కలికోట శంకర్, మహేష్, బండి సుధా, స్వరూప గౌడ్, పులి శ్రీకాంత్ పటేల్, శివ కుమార్ గౌడ్, ప్రసన్న, భరత్, రాము గౌడ్, జెల్ల శివ, పర్వేజ్, జాన్ దేవదానం, జిబిన్, అంజిరెడ్డి, శ్రీ చైతన్య స్కూల్ ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ ఐ పద్మజ, కోఆర్డినేషన్ మురళి కృష్ణ, ప్రిన్సిపాల్ సునీల, డీన్ శ్రీనివాస్, ఇంఛార్జిస్ సంతోష్, దుర్గ రావు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న క్లబ్ అధ్యక్షుడు వేముల వెంకటేష్, సభ్యులు




రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర వడ్డెర సంఘం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సంఘం అధ్యక్షుడు వేముల శ్రీనివాస్



భవాని కాలనీ సంక్షేమ సంఘం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సంఘం అధ్యక్షుడు ఎం శ్రీనివాస్ యాదవ్




హైదర్ గూడ లో జెండా ను ఎగురవేస్తున్న బీ ఆర్ ఎస్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి



రాజేంద్రనగర్ లో జెండా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, జి బాబు రావు తదితరులు



**రాజేంద్రనగర్ సర్కిల్ లో శుక్రవారం ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. వాడవాడలా త్రివర్ణ పతాకాలు రెపరప లాడాయి. రాజేంద్రనగర్ లో...**



బుద్వేల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న బస్తీ పెద్దలు



శివరాంపల్లి నైట్ షెల్టర్ లో జెండా ఎగురవేసిన సదాలక్ష్మి







స్వాతంత్ర్య వేడుకలలో చిన్నారులు



ప్రేమావతిపేట లో జెండా ఎగురవేసిన బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పి మల్లేష్ యాదవ్










శివరాంపల్లి శ్రీ సరస్వతి శిశు మందిరం లో పెండ్యాల చంద్రమోహన్ తదితరులు



## ఎందరో వీరయోధుల ప్రాణత్యాగాల ఫలం మన స్వతంత్ర భారతం

### తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

కూకట్‌పల్లి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం) వీరయోధుల ప్రాణత్యాగాల ఫలం మన స్వతంత్ర భారతదేశం అని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గాజులరామారం చౌరస్తా వైఎస్ఆర్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ.. ఆయన ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ బానిస సంకెళ్ల తెంచి స్వేచ్ఛా వాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పర్వదినం అని అన్నారు. మన దేశ అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని మువ్వన్నెల జెండాగా సగర్వంగా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజుని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా భారతదేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

# గద్వాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)79వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ... జిల్లా వ్యాప్తంగా.. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జిల్లా వ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, పార్టీ కార్యాలయాల్లో జరిగిన ఈ వేడుకల్లో వక్తలు జాతీయ జెండాలను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. అంతకుముందు మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గద్వాల జిల్లా సమీకృత కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాఎస్పీ టి.శ్రీనివాస్‌రావు, గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విజేయుడు, గద్వాల్ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అలివేలు, గద్వాల్ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ వై మొగులయ్య, గద్వాల సిఐ కార్యాలయంలో సీఐ టంగుటూరి శ్రీను, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్, జిల్లా అబ్కారీ శాఖ కార్యాలయంలో అధికారులు, గద్వాల్ మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ ధశరథ్, గద్వాల, ధరూర్, కేటిదొడ్డి, గట్టు మల్దకల్ లలో తహసీల్దార్, ఎంపిడిఓ, అగ్రికల్చర్, పోలీస్ స్టేషన్ లలో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, తదితర పార్టీ కార్యాలయాలో నాయకులు జాతీయజెండాను ఆవిష్కరించారు.


జిల్లా సమీకృత కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు


జిల్లా ఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎస్ పి టి.శ్రీనివాస్‌రావు

### విద్యార్థుల ప్రభాతభేరి

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ఉదయం గద్వాల్ పట్టణ పుర వీధుల గుండా భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ప్రభాతభేరి నిర్వహించారు. మహనీయుల వేషదారణతో విద్యార్థులు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. స్వాతంత్ర ఉద్యమంలో స్వేచ్ఛ కోసం కృషి చేసిన మహానుభావులకు జై జై పలుకుతూ పట్టణ పురవీధుల గుండా ప్రభాత బేరి నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.



# స్వాతంత్ర సమరయోధుల పోరాట ఫలితమే మనం పిలుస్తున్న స్వేచ్ఛ వాయువులు

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

కూకట్‌పల్లి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం) నాటి స్వాతంత్ర యోధుల పోరాట ఫలితమే నేడు మనం పిలుస్తున్న స్వేచ్ఛావాయువులు అని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రమేష్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లలోను స్థానిక నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి నాయకుల సేవా నిరతిని గుర్తుంచుకొని దేశ అభివృద్ధి కోసం వారి బాటలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాటి మహనీయులను నేటి విద్యార్థుల రూపంలో చూడడం అభినందనీయం


వివిధ వేషధారణతో ఉన్న చిన్నారులతో ప్రిన్సిపల్ సచిన్ జైస్వాల్...




నృత్యం చేస్తున్న విద్యార్థులు

## ఆర్యన్ స్కూల్ చైర్మన్ మహేందర్ రెడ్డి.

## ఆర్యన్ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

మైలర్ దేవుపల్లి : ఆగస్టు 15( ప్రభాత ఉదయం ) దేశానికి స్వాతంత్రం తెచ్చిపెట్టిన స్వాతంత్ర సమరయోధులను చిన్నారుల వేషధారణలో చూస్తుంటే ఎంతో సంతోషకరంగా ఉందని, వేషధారణ చేసిన విద్యార్థులను అభినందించారు ఆర్యన్ స్కూల్ చైర్మన్ మహేందర్ రెడ్డి. మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీలో గల ఆర్యన్ స్కూల్లో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సచిన్ జైస్వాల్ తో కలిసి చైర్మన్ మహేందర్ రెడ్డి స్వాతంత్ర సమర యోధుల చిత్రపటానికి పూలదండ వేసి జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తే... నాటి మహనీయుల లాంటి ఎందరినో తయారు చేయొచ్చని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ఆ పౌరులను చిన్నప్పటినుంచి తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అన్నారు. పెరుగుతున్న నాగరికతకు అనుగుణంగా తమ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు ఉత్తమ బోధనా అందిస్తున్నామని పేర్కొన్నారు. అంతకుముందు స్కూల్ ఆవరణలో విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. మరోవైపు చిన్నారుల సైతం వివిధ వేషధారణతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.


మహనీయుల చిత్రపటానికి పూలదండ వేసి జెండా ఎగరవేసిన మహేందర్ రెడ్డి





# హైదర్ నగర్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్‌పల్లి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం) భారత 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదర్ నగర్ (123) డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగురవేసి జెండా వందనం స్వీకరించి, అందరికి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హైదర్ నగర్ లోనీ మదర్సా స్కూల్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. తదనంతరం సమతా నగర్ కాలనీ లోని కార్పొరేటర్ కార్యాలయంలో వెస్టర్న్ హిల్స్ సొసైటీ అడ్డగుట్ట కమ్యూనిటీ హాల్, జై భరత్ నగర్ కాలనీ, హెచ్ఎంటి హిల్స్ కమ్యూనిటీ హాల్ మొదలగు చోట్ల త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశ ప్రజలందరికి, అలానే హైదర్ నగర్ డివిజన్ ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగధనులందరికీ జోహార్లు అర్పించారు. యువత మంచి స్ఫూర్తిదాయకమైన ఆలోచనలతో, గొప్ప గొప్ప లక్ష్యాలతో ముందుకువచ్చి దేశ, రాష్ట్ర, ప్రాంత అభివృద్ధిలో భాగస్వాములు కావాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి అందుబాటులోకి ఫాస్టాగ్ వార్షిక పాస్




హైదరాబాద్, ఆగస్టు 15(ప్రభాత ఉదయం) నేటి నుంచి అందుబాటులోకి ఫాస్టాగ్ వార్షిక పాస్ ఫాస్టాగ్ వార్షిక పాస్ నేటి(ఆగస్టు 15) నుంచి అందుబాటులోకి రానుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్రం ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను విడుదల చేస్తుంది. ఈ పాస్ ద్వారా హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలలో ఒక ఏడాది లేదా 200 ట్రిప్పుల వరకు టోల్ ఫ్రీ ప్రయాణం చేయవచ్చు. ఈ పాస్ ధర రూ.3,000గా నిర్ణయించారు. వార్షిక పాస్ ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే వర్తిస్తుంది.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి

### %డ% ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి

గద్వాల ప్రతినిధి, ఆగష్టు 15(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి %డ% ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి. జితేందర్ రెడ్డి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వివరాలను తన సందేశం ద్వారా తెలియజేస్తూ,భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, స్వాతంత్ర్యం తరువాత పేదరికం, అసమానతలు,అస్పృశ్యతపై పోరాటం ప్రారంభించి ప్రజాస్వామ్య పునాదులు వేసినట్లు తెలిపారు. 70 ఏళ్లుగా ప్రజల ఆహార భద్రత కోసం పి.డి.ఎస్ వ్యవస్థ భరోసా ఇస్తోందని,ఉగాది నుండి "సన్న బియ్యం" పంపిణీ ప్రారంభించబడిందని తెలిపారు .జూన్, జూలై, ఆగస్ట్ లో 1,64,357 రేషన్ కార్డుదారులకు 11,163 మెట్రిక్ టన్నుల ఉచిత రేషన్ సన్న బియ్యాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. జూలై 14 నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించి, పదేళ్ల తర్వాత రేషన్ షాపుల వద్ద సందడి మొదలైందని తెలిపారు.రైతు సంక్షేమంలో 58,113 మంది రైతులకు 513 కోట్ల 99 లక్షల రూపాయల పంట రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. "ఇందిరమ్మ రైతు భరోసా" పథకం కింద ఎకరాకు 12,000 రూపాయల పెట్టుబడి సాయం అందించారని,జూన్ 16న ప్రారంభించి 9 రోజులలో 9,000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 2025-26 వ వానాకాలంలో 1,69,299 మంది రైతులకు 268 కోట్ల 84 లక్షల రూపాయలు నేరుగా ఖాతాల్లో జమ చేసినట్లు, కొత్త దరఖాస్తు చేసిన 3,289 రైతులకి కూడా పెట్టుబడి సాయం అందించారని పేర్కొన్నారు. జిల్లాలో 75 కొనుగోలు కేంద్రాల్లో 95,378 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి,క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇస్తూ 221.27 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. జిల్లాలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పంపిణీ లో భాగంగా 59,505 పంపు సెట్లకు విద్యుత్ అందించడం, దీనికి 42.80 కోట్లు సబ్సిడీ చెల్లిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ సంక్షేమానికి 1,13,000 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. తొలి విడతలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం,మొత్తం 22,500 కోట్లు ఖర్చు, ఒక్క ఏడాదిలో 4,50,000 ఇళ్ల నిర్మాణం పూర్తి చేయబోతున్నట్లు,ఇప్పటివరకు 6,815 గృహాలు మంజూరు,816 గృహాల నిర్మాణ దశల బట్టి లబ్ధిదారులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థలలో,విద్యా , ఉద్యోగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లు ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని అన్నారు. యువతకు టిజిపీఎస్సీ ద్వారా 60,000 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు వివరించారు. తెలంగాణలో సాగునీరు,పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం,కృష్ణా-గోదావరి వాటాల సాధనలో విజయాన్ని సాధించేందుకు ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందని చెప్పారు."తెలంగాణ రైజింగ్ 2047" ప్రణాళికలో 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధించడం లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని గౌరవప్రదంగా ప్రపంచ వేదికపై నిలబెట్టే సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం దేశభక్తి ఉట్టిపడేలా బాల భవన్, వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.





### ఐడీఓసీలో పథకావిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్

అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,స్వాత్రంత్ర సమర యోధులకు ఘనంగా నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో అలివేలు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరుప్పుల ఎస్ఐ సృజన కుమార్ ఉత్తమ ఉద్యోగి ఎంపిక

జనగామ, ఆగష్టు 15 (ప్రభాత ఉదయం): 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగస్తులకు విధి నిర్వహణ లో ఉత్తమ ప్రతిభ కనబర్చన వారికీ ప్రశంశ పత్రాలు ఇచ్చారు. అందులో భాగంగా పోలీస్ డిపార్ట్మెంట్ లో జిల్లా లోని దేవరుప్పుల మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఊర సృజన కుమార్ కు ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డీసీపీ రాజమహేంద్రనాయక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఇదే పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ కూడ ఉత్తమ ఉద్యోగి ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





### ముందుచూపు లేమీతోనే.. వర్షాకాలంలో ఇబ్బందులు.

### వరద ప్రభావిత ప్రాంతాల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి. సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 15( ప్రభాత ఉదయం) మహేశ్వరం నియోజకవర్గంలో లోని లోతట్టు ప్రాంతంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంజారెడ్డి శుక్రవారం పర్యటించారు. వర్షం వలన స్థానికంగా నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గం లోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని గుర్రంగూడ, శ్రీనివాసపురం, పంచాయతీ రాజ్ నగర్ కాలనీ తదితర వర్షాల ప్రభావిత ప్రాంతాలలో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. వరద నీరు, నీరు నిల్వ సమస్యలపై కాలనీవాసులతో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ..... "మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి హయాంలో వర్షాలు వస్తాయని ముందే అలర్ట్ ఇచ్చి, డ్రైనేజ్ నాలాలను శుభ్రం చేయించేవారని, కానీ ప్రస్తుత ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక ప్రకటించినా, ఆ ప్రణాళిక వల్ల ఏమి ప్రయోజనం కలిగిందో అర్థం కావడం లేదు అని విమర్శించారు. ఎస్ ఎన్ డి పి నాల పనులు గతంలో చాలావరకు పూర్తి చేశామని ఉదాహరణకు లెనిన్ నగర్ వెళ్లాలంటే భయపడేవారు ఒక ఫ్లోర్ కాకుండా రెండో ఫ్లోర్ వరకు వర్షపు నీరు వెళ్లేది అలాంటి పరిస్థితులు ఇప్పుడు లేకుండా ఎంత పెద్ద వర్షం కురిసిన సాఫీగా నీళ్లు బయటకు వెళ్లిపోయే విధంగా ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ ప్రజలు చాలా సురక్షితంగా ఉన్నారని ఎస్ ఎన్ డి పి నాలా పనులు పూర్తికాని ప్రాంతం అంటూ ఉంది అంటే కేవలం మిథిలా నగర్, సత్య సాయి నగర్ అసంపూర్తిగా ఉన్నాయని వీటి ప్రభావం వల్లే ఈ కాలనీలు రెండు కూడా ముంపుకు గురి అవుతున్నామని ఆమె పేర్కొన్నారు. అలాగే, ఎస్ఎన్‌డీపీ నాలా పనులు తక్షణమే ప్రారంభించి, వేగంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పర్యటనలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ముఖ్య అతిధిగా హాజరైన ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

### గౌరవ వందనం స్వీకరించి..జెండాను ఆవిష్కరించిన ముఖ్య అతిధి

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.. స్టాల్స్ సందర్శన తో వేడుకలు ముగింపు



జనగామ, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం): ప్రజా ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక ధర్మకంచ స్టేడియంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముఖ్య అతిధిగా హాజరు కాగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్,ఆర్డీవో గోపిరామ్ తదితరులు స్వాగతం పలికారు. ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి.. ముఖ్య అతిధి జాతీయ జెండా ని ఆవిష్కరించారు. అందరూ జాతీయ గీతం, తెలంగాణ గీతం ఆలపించారు అనంతరం..వివిధ శాఖల ద్వారా జరుగుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును... అలాగే సాధించిన ప్రగతి ని ముఖ్య అతిధి తన సందేశం ద్వారా ప్రజలకు తెలియజేసారు సందేశం అనంతరం....లింగాల ఘనపూర్, చౌడారం, ఘనపూర్ కేజీవీబీ విద్యార్థులు, సెయింట్ పాల్ పాఠశాల సాంస్కృతిక కార్యక్రమాలు, ఘనపూర్ జెడ్పీఎచ్ఎస్, జనగామ ప్రభుత్వ హై స్కూల్ యోగాసనలు, యర్రగొల్లపహాడ్ ఎంపీహెస్ విద్యార్థుల కరాటే విన్యాసాలు అందరిని అలరించాయి. సాంస్కృతిక కార్యక్రమాల తరువాత.. 377 ఎస్‌ఎచ్ జి లకు 40.30 కోట్ల బ్యాంక్ లింకేజి రుణాలు, స్త్రీ నిధి రుణాల కింద 43 సంఘాలకు 5.73 కోట్ల రుణాలను,ఉత్తమ ఉద్యోగులకు ముఖ్య అతిధి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాల ప్రధానం జరిగింది. మన జిల్లా మన నీరు కార్యక్రమం లో భాగస్వామ్యం అయి లక్ష్యాన్ని చేరుకున్న అధికారులకు అలాగే గత సంవత్సరం పదవ తరగతి పరీక్ష లలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అలాగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికీ కూడా బహుమతులను అందచేశారు చివరగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లని తిలకించారు ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపిరామ్, వివిధ శాఖ చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది,విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.



ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య జనగామ జిల్లా లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుక లో జెండా వందనం చేస్తున్నా దృశ్యం



## ఉత్తమ ఎస్ఐ లుగా ఎం.కళ్యాణ్ కుమార్ (గద్వాల టౌన్), పి.శ్రీనివాస్ రావు(అయిజ)

### పశంసా పత్రాన్ని పొందిన ఎస్ఐలు

### అభినందించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎ.పి. జితేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పీ టీ.శ్రీనివాస్ రావు



గద్వాల ప్రతినిధి, ఆగస్టు 15(ప్రభాత ఉదయం)2024 - 25 సంవత్సరానికి గానుప్రతిభావంతమైన సేవల ద్వారా విశిష్ట సేవలను గుర్తించి గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్, అయిజ ఎస్ఐ పి.శ్రీనివాస్ రావుకు ఉత్తమ ప్రశంసా పత్రాలు లభించాయి. శుక్రవారం జరిగిన పంద్రాగస్టు స్వాతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ ఫరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో జరిగిన సన్మాన అభినందన సభా కార్యక్రమంలో ఉత్తమ ప్రశంసాపత్రాన్ని పొందారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి, గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజేయుడు తదితరుల చేతుల మీదుగా గద్వాల టౌన్ ఎస్ఐ కల్యాణ్ కుమార్, అయిజ ఎస్ఐ శ్రీనివాస్ రావు, ఏఎస్ఐ కె.నర్సింహులు, సీనియర్ అసిస్టెంట్ మహ్మద్ హనీఫ్, హెడ్ కానిస్టేబుల్ రంజిత్ కుమార్, పీఎస్ఓ సందీప్‌రెడ్డి లకు ఉత్తమ ప్రశంసా పత్రాలు లభించాయి. పోలీసు శాఖలో మెరుగైన సేవలు అందించిన నేపథ్యంలో వారి సేవలను గుర్తించి ఉత్తమ సేవలకు గాను ప్రభుత్వం చేత ఈ ప్రశంసా పత్రాలను పొందారు. చోరీలు, చైన్ స్నాచింగ్, వైట్ కాలర్ నేరాలు, శాంతిభద్రతల పరిరక్షణలో గద్వాల టౌన్ ఎస్ఐ, అయిజ ఎస్ఐలు తమ వంతు పాత్రను పోషిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు, తన తోటి సిబ్బందికి తదితరులకు గద్వాల టౌన్ ఎస్ఐ, అయిజ ఎస్ఐ, ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) - వేం నరేందర్ రెడ్డి




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(ప్రభాత ఉదయం) ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్‌లోశుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి. జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన గౌరవ ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.గ్రామాణాభివృద్ధి, అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు, సివిల్ సప్లయ్, వైద్యఆరోగ్య శాఖ, విద్యాశాఖ, అగ్నిమాపక, ఐసిడిసి శాఖలకు సంబంధించి శకటాలు తిలకించిన అనంతరం పరిశ్రమలు, గ్రామాణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవన, పౌర సరఫరాలు, విద్యుత్ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సి.వెంకటేశం, కార్యాలయ సిబ్బంది అబ్దుల్ అజీజ్ (టైపిస్ట్), లియాకత్ అలీ (ఆఫీసు సబార్డినేట్), ఇతర జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పదవ తరగతి, ఇంటర్ లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కె.జి.బి.వి. స్కూల్ ఆమన్ గల్, మోడల్ స్కూల్ మహేశ్వరం, ఎ.వి.న్ ఇంటర్నేషనల్ స్కూల్, హయాత్ నగర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుక్కుగూడ, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదర్ గుల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథితో పాటు అతిథులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ వేడుకల్లో ఎమ్మెల్సీ ఏ.వి.ఎన్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీతా రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## జలమండలిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ఖైరతాబాద్, ఆగస్టు 15(ప్రభాత ఉదయం) జలమండలిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. జలమండలి వినియోగదారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో ఈడీ మయాంక్ మిట్టల్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, సీవీవో గ్యానేందర్ రెడ్డి, సీజీఎంలు, యునియన్ నాయకులు, ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## విదేశి మందు పార్టీలో పట్టుబడ్డ ఆఫ్రికన్లు

### బాకారంలో ఫాంహౌస్పై ఎస్టటి పోలీసుల దాడులు.

### విదేశీయులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు.

మొయినాబాద్ , ఆగస్టు 15(ప్రభాత ఉదయం) విదేశి మందుతో డీజే సౌండ్, నృత్యాలతో సందడి చేసిన ఆఫ్రికన్ దేశస్తులను ఎస్టి పోలీసులు వక్కా సమాచారంతో పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం బాకారం సమీపంలో గల ఎస్కేఎం ఫాంహౌస్లో ఆఫ్రికన్ దేశస్తులు పుట్టిన రోజు వేడుకలను నిర్వహించుకుంటున్నారు. ఆ ఫాంహౌస్లో చాలా అధికంగా కార్లు ఆగి ఉండడం, డీజే సౌండ్ తో నృత్యాలు చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఎస్ఓటీ పోలీసులకు పక్కా సమాచారం తెలవడంతో శుక్రవారం ఉదయం బాకారం సమీపంలో గల ఎస్కేఎం ఫాంహౌస్ పై దాడి చేశారు. దీంతో ఫాంహౌస్లో గుట్టుచప్పుడు కాకుండా విదేశి మద్యం లిక్కర్ పార్టీ నిర్వహించుకుంటున్న 51 మంది పటుట్టుబడడం చంచలనంగా మారింది. పూర్తి వివరాలు మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపిన వివార ప్రకారం... ఆఫ్రికన్ దేశానికి చెందిన 51 మంది పార్టీ కోసం ఎస్ కెఎం ఫాంహౌస్లో పార్టీ చేసుకుంటున్నారని తెలిపారు. ఇందులో 51 మందిలో 37 మంది మహిళలు కాగా 14 మంది. పురుషులున్నారు. విదేశి మందు బాటిళ్లతో పాటు డ్రగ్స్ ఉన్నట్లు సమాచారం ఉండడంతో పూర్తిగా విచారిస్తున్నామని తెలిపారు. 51 మంది ఆఫ్రికన్లను అదుపుతీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. అదేవిదంగా వారు ఇక్కడకు చేరుకుని ఎన్ని రోజులైంది. వీరికి వీసాలు ఉన్నాయా లేదా గడువు ముగిసిందా అనే కోణంలో వీసాలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. విదేశీయులు పార్టీ నిర్వహించుకునేందుకు పర్మిషన్ ఉండా లేదా విదేశి మద్యం ఎక్కడి నుండి తెచ్చారనే కోణంపై పోలీసులు ఫోకస్ పెట్టారు. 100 మంది ని పోలీసులు గుర్తించారు.

## నేడు షాపూర్ సెక్షన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం




శంషాబాద్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం) షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. సెక్షన్ పరిధిలోని చందన్ వెల్లి , రామంజపూర్ విద్యుత్ ఫీడర్ పరిధిలలో ఉదయం 10.00 గంటల నుండి 13.00 గంటల వరకు కోత్వాల్ గూడ, రామంజపూర్, బోటి గూడ గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన వివరించారు. విద్యుత్ వినియోగదారులు ఎంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## జోగుళాంబ ఆలయ ఈవోగా దీప్తి గౌడ్



అలంపూర్, ఆగస్టు15(ప్రభాత ఉదయం) అష్టాదశ శక్తీపీఠాలలో అయిదవ శక్తీపీఠంగా విరాజిల్లుతున్న శ్రీజోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల ఈఓగా దీప్తిగౌడ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో శ్రీజోగుళాంబ ఈఓగా విధులు నిర్వహిస్తున్న పురేందర్ జమ్మిచేడులోని శ్రీజమ్ములమ్మ ఆలయానికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జడ్చర్ల మండలం గంగాపూర్ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ ఈవోగా విధులు నిర్వహిస్తున్న దీప్తి గౌడ్ కు శ్రీజోగుళాంబ ఆలయ ఈఓగా అదనపు బాధ్యతలప్పగించారు.




## ఉత్తమ సేవలకు పురస్కారం

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 15(ప్రభాత ఉదయం)స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం ద్వారా గుర్తించిన వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను శుక్రవారం జిల్లా పోలీస్ ఫరేడ్ గ్రౌండ్ లో ప్రభుత్వ సలహదారు ఎ.పి.జితేందర్ రెడ్డి అందజేశారు. ఇందులో భాగంగా వ్యవసాయ శాఖ సంచాలకులు సంగీత లక్ష్మీ, చింతలకుంట ఏఈఓ భరత్ సింహ్మాలు ఉత్తమసేవా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వారిని డిఏఓ సక్రియా నాయక్, కార్యాలయం సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజేయుడు, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్ లు, వివిధ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608